# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

14 మే,2025 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in






## ముఖ్యమంత్రిని కలిసిన ఆర్టీఐ కషనర్లు

**హైదరాబాద్ మే13 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** రాష్ట్ర సమాచార కమీషన్ (ఆర్టీఐ)కి కొత్తగా నియమితులైన కమీషనర్లు మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీఐ నూతన కమీషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాస రావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యా రెడ్డి లు ముఖ్యమంత్రిని కలిసి, శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతను తెలిపారు. ఆర్టీఐ కమిషనర్లు తమ కుటుంబసభ్యులతో ముఖ్యమంత్రిని కలిశారు.

## చార్మినార్ వద్ద సుందరీ మణులు

# హెరిటేజ్ వాక్

**హైదరాబాద్ మే12, (నవభూమి ప్రతినిధి) :** మిస్ వరల్డ్–2025 పోటీదారులు మంగళవారం హైదరాబాద్ నగరంలోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాకింగ్ నిర్వహిస్తారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకునే 109 దేశాల సుందరీమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలుకుతారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటో షూట్ నిర్వహిస్తారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల





గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ చేస్తారు.

అలాగే హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కన్హయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కెఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏహెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో షాపింగ్ చేస్తారు. గాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తారు. అనంతరం సుప్రసిద్ధ చౌహన్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసే విందుకు హాజరవుతారు. కాగా మిస్ వరల్డ్ కాంటేస్టర్లకు మెహంది వేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా నిజామి సాంప్రదాయ దుస్తులను కూడా ధరించడానికి ఏర్పాట్లు చేశారు. దీంతోపాటు రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే సినిమాలను ప్రదర్శిస్తారు. చౌమల్లా ప్యాలెస్‌లో వెల్‌కమ్ డిన్నర్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో చార్మినార్ జోన్ పరిధిలోని ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు.



**బుధవారం ఓరుగల్లు పర్యటనకు..**

మిస్‌వరల్డ్ పోటీదారులు బుధవారం ఓరుగల్లు పర్యటనకు రానున్నారు. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో



కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని.. అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి హరిత కాటేజీల్లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు

## హైదరాబాద్‌లో భారీగా

# డ్రగ్స్ పట్టివేత

■ పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

**హైదరాబాద్ మే12, (నవభూమి ప్రతినిధి) :** హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా నిందితులు వేర్వేరు దారుల్లో తరలిస్తునే ఉన్నారు. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇవాళ(సోమవారం) మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు.

పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని





కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.

# దిగజారుడు మాటలు

## ఈటల రాజేందర్‌పై మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ మే12, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు.

రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధూలు జర్నలిస్ట్ లను అన్నారు

## విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

### ఎస్పీ కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

### ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా :ఎస్పీ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మే 13(నవభూమి-** తమ వ్యక్తిగతమైన కారణాల వల్లగాని, కుటుంబ కలహాల వల్లగాని, ఇతరుల చేత బాధించబడినా,మరే కారణాల వల్లగాని బాధితులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో గాని, తమకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలేగాని, విధి నిర్వహణలలో ఉన్న ప్రభుత్వ అధికారుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా వారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేశారు. మేనమామ, సోదరుడి నుండి ప్రాణహాని ఉందని, తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని కోరుతూ పోలీసులకు సంబంధం లేని విషయంలో, బెదిరించే నెపంతో జంగాలగుట్టకు చెందిన శిరువాటి శంకర్ తన భార్య ముగ్గురు పిల్లలపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను జిల్లా పోలీస్ అధికారి ఉదహరిస్తూ పోలీస్ అధికారులకు సంబంధంలేని విషయంలో, జిల్లా పోలీసు కార్యాలయం ముందు న్యూసెన్స్ చేసినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల ముందు, ప్రభుత్వ అధికారుల ముందు ఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ సన్నివేశాన్ని వీడియో చిత్రీకరణ చేసి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని గ్రహించి తమ తమ న్యాయపరమైన సమస్యలను, ఫిర్యాదులను ప్రజలు పోలీసువారి వద్దకు నేరుగా వచ్చి న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని అధికారులకు, వారి విధులకు ఆటంకం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పెళ్లి వద్దన్న కొడుకు, ఆత్మహత్యకు పాల్పడ్డ తల్లి...!

**పెనుబల్లి, నవభూమి, మే 13:** పెళ్లి చేసుకునేందుకు కొడుకు నిరాకరించడంతో ఓ తల్లి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెనుబల్లి బి సి కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. వి. ఎం. బంజర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బి. సి కాలనీ కి చెందిన తోట అంజమ్మ(45)సోమవారం ఇంట్లో వున్న టాబ్లెట్లు మింగి మంగళవారం మృతి చెందింది. తన చిన్న కుమారుడు తోట హరికృష్ణకు వివాహం చేసేందుకు సంబంధాలు చూస్తున్నారు. హరికృష్ణ తనకు ఇప్పుడే పెళ్ళివద్దని పెళ్లికి నిరాకరించాడు. అంజమ్మ మాత్రం పెళ్లి చేసుకోవాలి అంటూ పట్టుబట్టింది.

# కరెంట్ కష్టాలు



**నల్లగొండ-నవభూమి:** నల్లగొండ పట్టణంలో పలుచోట్ల విద్యుత లో వోల్టేజీ సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలో 48 వార్డులు ఉన్నాయి. అయితే ప్రధానంగా శివారు కాలనీలతో పాటు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో లో వో ల్టేజీ సమస్య అధికమైనట్లు సమాచారం. పట్టణం విస్తరించడం తోడు కొత్త కాలనీలు ఏర్పాటు కావ డం, కొత్తగా ఇళ్ల నిర్మాణాలు పెరగడంతో విద్యుత అవసరం కూడా పెరిగింది. గతంలో ఉన్న ట్రాన్సఫార్మర్ల పరిధిలోనే కొత్త కనెక్షన్లు ఇస్తుండటంతో తరచుగా ట్రిప్పు అవుతుంది. కొద్ది రోజుల క్రితం నల్లగొండ పట్టణంలోని హనుమాననగర్ ప్రాంతంలో కొద్దిపాటి వర్షానికి, గాలి దుమారానికి కొన్ని ఇళ్లకు కరెంటు నిలిచిపోయింది. ఆ వార్డులో చుట్టు పక్కల కరెంటు ఉండగా కొన్ని ఇళ్లల్లో నిలిచిపోయింది. సం బంధితశాఖ పట్టించుకోకపోవడంతో తెల్లవార్లు ఆ ప్రాంత గృహ వినియోగదారులు వేసవి ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంబంధిత శాఖ అధికారులకు ఫోన చేసిన కూడా స్పందించలేదని, మరుసటి రోజు ఉదయం కరెంటు సరఫరా పునరుద్ధరించారని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం 40 డి గ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎండలు మండిపోతుండగా అర్ధరాత్రి వరకు ఉక్కపోత ఉంటుంది. మే నెల కావడంతో ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో అడపాదడపా కరెంటు పోవడం వల్ల ప్రజలు సతమతమవుతున్నారు.

**శివారు ప్రాంతాలకు తప్పని తిప్పలు**

జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతాల ప్రజలకు ఇ బ్బందులు తప్పడం లేదు. తరచుగా ట్రాన్సఫార్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయి. మునిసిపాలిటీలో విలీనమైన పలు గ్రామాల్లో కరెంట్ సమస్య, లో వోల్టేజీ, లూజ్ లైన్ల సమస్య, ఇళ్ల పై నుంచి కరెంట్ వైర్ల తొలగింపులో జాప్యం జరుగుతుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. అదనపు ట్రాన్సఫార్మర్ల కేటాయింపు ప్రతిపాదనలకే పరిమితమైన పరిస్థితి. నాణ్యమైన విద్యుత సరఫరా కాకపోవడంతో ఆయా ప్రాంతాలలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నల్లగొండ పట్టణంలోని 48 వార్డుల్లో సుమారు 83 వేలకు పై గా గృహ విద్యుత కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. ప్ర తియేటా కొత్త నిర్మాణాలు జరుగుతుండటంతో కనెక్ష న్ల సంఖ్య పెరుగుతుంది. గృహ విద్యుత సంఖ్యకు అ నుగుణంగా ట్రాన్సఫార్మర్లను ఏర్పాటు చేయకపోవడంతో లోవోల్టేజీ సమస్య ఎదురవుతుంది. అదనంగా సబ్‌స్టేషన నిర్మాణంతో పాటు ట్రాన్సఫార్మర్లను ఏర్పా టు చేయాలని గృహ వినియోగదారులు కోరుతున్నా రు. ఉదాహరణకు శేషమ్మగూ డెం, పానగల్, ఎన్జీవో కాలనీ, ఆదిత్య కాలనీ, లెప్రసీ కాలనీతో పాటు కేశరాజుపల్లి, కతాల్‌గూడెం, గంధవారిగూడెం, చర్లపల్లి ప్రాంతాలల్లో లో వోల్టేజీ సమస్య ఉన్నట్లు సమాచా రం. అదేవిధంగా మిగతా శివారు ప్రాంతాలతో పా టు జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో కూడా ఈ స మస్య ఎదురవుతున్నట్లు తెలిసింది. వెంటనే సమస్య ను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# రేషన్ కార్డులు ఇచ్చేదెప్పుడు?

- సంక్రాంతికే ఇస్తామన్న మంత్రి ఉత్తమ్
- ఆరు నెలలు గడుస్తున్నా అర్హులకు అందని కార్డులు
- జిల్లాలో 15వేల పైచిలుకు దరఖాస్తులు
- కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరం



**మంచిర్యాల-నవభూమి:** కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం లభించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త కార్డులను జారీ చేయడం లేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదు. దీంతో కుటుంబాలు వేరుపడిన వారితో పాటు కొత్తగా వివాహం చేసుకున్న వారు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు జారీ చేస్తారా అని ఎదురు చూస్తున్నా రు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు లింక్ ఉండటంతో ఆశావహులు వీటి కోసం నిరీక్షిస్తున్నారు. ఈ తరుణంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. డిసెంబరులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ... అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవుతుందని ప్రకటించారు. కొత్తరేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించడంతో ప్రజల్లో ఆశలు చిగురించాయి.

**రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ హామీ...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలుత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబరులో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఆ తర్వాత అనేకమంది దరఖాస్తులు చేసుకోగా, వాటిని 2022 సంవత్సరంలో పరిశీలించి, అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. 2023 నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది. అనుకున్న విధంగానే రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్తరేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించారు. మొదట 2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలను అమలు చేసేందుకు 2023 డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, వార్డుసభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపజేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతో పాటు, కొత్తరేషన్ కార్డుల కోసం కూడా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2,500 రూపాయలు, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ పథకం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలంతో పాటు ఇళ్లు మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, చేయూత కింద కొత్తగా పింఛన్ మంజూరు కోసం ప్రజాపాలన దరఖాస్తు ఫారాన్ని రూపొందించారు. కోరిన విధంగా దరఖాస్తులను పూరించిన ఆశావహులు వాటిని అధికారులకు అందజేశారు. వీటితోపాటు రేషన్‌కార్డులు లేనివారు తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖా స్తులు స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అర్హుల జాబితా తయారు చేసి, విడుదల చేసిందే తప్పా...కార్డులు ఇవ్వడంలో జాప్యం చేస్తోంది.

**దరఖాస్తులకు కలగని మోక్షం...**

జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 15వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని జిల్లా అధికారులు ప్రభుత్వానికి పంపించారు. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాలు, నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘం అర్హులైన వారికి రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసి, దరఖా స్తులు స్వీకరించింది. రేషన్ కార్డులు లేక రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందలేకపోతు న్నారు. రేషన్‌కార్డు ఆధారంగా రూ. 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయగా, కార్డులు లేని వారికి రుణమాఫీ కాలేదు. అదే రేషన్ కార్డు ఉంటే అందరితో పాటు తమకు కూడా రుణమాఫీ అయ్యేదనే అభిప్రా యాలు రైతుల నుంచి వ్యక్తమయ్యాయి

## ఆపద సమయంలో భయభ్రాంతులకు గురికావద్దు

### ఎస్టీపీపీలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది

- మంచిర్యాల డీసీపీ భాస్కర్
- ఎస్టీపీపీలో మాక్ డ్రిల్



**జైపూర్, నవభూమి, మే 13:** జైపూర్ ఎస్టీపీపీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనుకోని సంఘటనలు సంభవించినప్పుడు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం ఎస్టీపీపీలోని పరిపాలన భవనంలో పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహెల్గాం ఉగ్రదాడి అనంతరం ఇటీవల సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా ప్రతీఒక్కరు విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తారసపడితే వారి ఆధార్‌కార్డును అడిగి పరిశీలించాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అస్వస్థతకు గురైనప్పుడు చేయాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంచల్‌సర్కార్, ఎస్టీపీపీ ఈడీ చెన్న కేశవుల చిరంజీవీ, జీఎం శ్రీనివాసులు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీధర్, శ్వేత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**కొత్తగూడెం మే 13 నవభూమి ప్రతినిధి:** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారులతో కలిసి సందర్శించి,ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు.త్రాగునీరు టెంట్, తూకపు,తేమ యంత్రాలు,గన్ని బ్యాగ్స్,టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు.కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని,ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని,అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు,తదితరులు పాల్గొన్నారు



# రక్తనిధి కోసం తిప్పలు

**యాదాద్రి నవభూమి, మే 13:** రక్తదానం ప్రాణదానంతో సమానం అంటారు. చిన్న రక్తపు బొట్టు ప్రాణాన్ని నిలబెడుతుంది. ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రిలో చేరగానే అవసరమయ్యేది రక్తమే. దీంతో రోగి కుటుంబ సభ్యులు వెంటనే రక్తం కోసం ఉరుకులు పరుగులు తీయడం తరు చూ చూస్తుంటాం. కొంత కాలంగా జిల్లాలో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడంతో ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అయితే జిల్లాలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నారని, కేవలం స్థలం కేటాయిస్తే సరిపోతుందని రెడ్‌క్రాస్ సంస్థ విజ్ఞప్తి చేస్తోంది. దీంతో జిల్లాయంత్రాంగం స్థలం కేటాయింపుపై కసరత్తు మొదలు పెట్టింది. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపద సమయంలో రక్తం అవసరమవుతోంది. అయితే ఈ రక్తం మనిషి నుంచి తీసిన వెంటనే జబ్బుచేసిన, గాయపడి న రోగికి ఎక్కించే వీలుండదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన రక్త నిధి(బ్లడ్‌బ్యాంకు)లోని ప్రయోగశాలలో పరీక్షించిన రక్తాన్ని మాత్రమే రోగులకు వినియోగించాలి. ఈ నేపథ్యంలో రక్తం ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్లడ్‌బ్యాంకు లేకపోవడంతో జిల్లాతోపా టు చుట్టుపక్కల జిల్లాల వారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందు లు పడుతున్నారు. జిల్లా నుంచి జాతీయ రహదారులైన ఎన్‌హెచ్ 163 హైదరాబాద్-వరంగల్, ఎన్‌హెచ్ 65 హైదరాబాద్-విజయవాడ ఉన్నాయి. వీటితోపాటు ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల కు వెళ్లేందుకు లింకు రోడ్లు కూడా ఉన్నాయి. ఈ రహదారులపై నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్లనుంచి ప్రయాణించే వాహనదారులు తరుచుగా ప్రమాదాలకు గురవుతుంటారు. జిల్లాకేంద్రంతోపాటు ఎయిమ్స్, ఇతర ఆస్పత్రుల్లో ఆరకొరగా వైద్య వసతులు ఉండటంతో పాటు రక్తం అందుబాటులో లేకపోవడంతో గాయపడిన వారందర్నీ కూడా హైదరాబాద్‌కు తరలిస్తారు. అయితే రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రి స్థాయి పెంచి..., సౌకర్యాలు కల్పించంలేదు. అదేవిధంగా ఎయిమ్స్ కూడా అన్ని రకా ల వైద్యానికి సిద్ధమవుతోంది. మరోవైపు యాదగిరిగుట్టలో ప్రభుత్వ మెడికల్, ఆస్పత్రి నిర్మాణం కానుంది. ఎయిమ్స్‌లో 750 పడకల ఆస్పత్రి,యాదగిరిగుట్ట ఆస్ప త్రిలో 100పడకలతోపాటు ఏరియా ఆస్పత్రులో 200 పడకలు, పీహెచ్‌సీల్లో అత్యవసర సేవలన్నీ కూడా అందుబాటులో రానున్నాయి. ఈ ప్రాంతం రానున్న రోజుల్లో మెడికల్ హబ్‌గా మారనుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో బ్లడ్‌బ్యాంకు అత్యవసరంగా మారింది. జిల్లాకేంద్రంలో బ్లడ్ బ్యాంకు నిర్మించాలని స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తున్నారు. బ్లడ్ బ్యాంకుకు స్థలం ఇస్తే రెడ్‌క్రాస్ సంస్థ దాతల సహకారంతో నిర్మించే అవకాశం ఉంది. దాతల సహకారంతో వసతులు భువనగిరి పట్టణంలో బ్లడ్ బ్యాంకు నిర్మిస్తే దాతల సహకారంతో అన్ని వసతులు కల్పించేందుకు రెడ్‌క్రాస్ సంస్థ సిద్ధంగా ఉంది. బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేస్తే రక్తాన్ని పరీక్షించేందుకు ల్యాబ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం సిబ్బంది, పరికరాలు, మిషన్లు, నాలుగు వాహనాలు, సాంకేతికపరమైన వసతులన్నీ కూడా రెడ్‌క్రాస్ దాతల సహకారంతో సమకూర్చనుంది. బ్లడ్‌బ్యాంక్ నిర్మాణంతోపాటు పరికరాలు, ఇతర వాటి కోసం దాదాపు రూ. 4కోట్ల వరకు ఖర్చవుతాయి. భవనం నిర్మాణం కోసం దాతలు సిద్ధంగా ఉండగా, ఈ మేరకు దాతలు, ప్రభుత్వ సహాయంతో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెడ్‌క్రాస్ సంస్థ సిద్ధమవుతోంది. అయితే జిల్లా యంత్రాంగం స్థలం కేటాయించడమే తరువాయి. మరోవైపు జిల్లాకేంద్రంలో అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్టు సమాచారం.

**స్థలం కేటాయించండి..రూ. 2కోట్లతో బ్లడ్ బ్యాంకు నిర్మిస్తాం..**

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో సామాజిక అవసరాల్లో భాగంగా బ్లడ్‌బ్యాంకుకోసం స్థలాన్ని కేటాయించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. భువనగిరి పట్టణంలో 1500 నుంచి 2వేల గజాల స్థలాన్ని రెడ్‌క్రాసకు ఇవ్వాలని కోరుతున్నారు. రెడ్‌క్రాససంస్థ జిల్లాలో 2016 నుంచి పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా దాత ల సహకారంతో రూ. 2కోట్లతో బ్లడ్‌బ్యాంకుతోపాటు తలసేమియా రోగులకు సంబంధించిన వార్డును నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లాయంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. భువనగిరిలో బ్లడ్ బ్యాంకుతోపాటు తలసేమియా వార్డును నిర్మించిన పక్షంలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, మేడ్చల్, మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రక్తంకోసం హైదరాబాద్ వెళ్లకుండా ఇక్కడే స్థానికంగా ఉన్న ఆస్పత్రిల్లో చికిత్సలు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. తద్వారా రోగులకు ఆర్థికంగా ఇబ్బందుల్లేకుండా ఉంటుంది. అయితే భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాల ఆవరణలో స్థలాన్ని గుర్తించినట్లు తెలిసింది. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నా యా? అనే అంశంపై జిల్లాయంత్రాంగం ఆరా తీస్తోంది. బ్లడ్‌బ్యాంకు నిర్మించేందుకు దాత లు ముందుకు రావడంతో స్థలాన్ని త్వరగా కేటాయించాలని రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు కలెక్టర్ ఎం.హనుమంతరావుకు ఇటీవల విజ్ఞప్తి చేశారు. అయితే ఏ ప్రాంతంలో అయితే బాగుంటుందో సాధ్యాసా?ధ్యాలను పరిశీలించాలని అధికారులకు కలెక్టర్ సూచించినట్లు సమాచారం. దాతల సహకారంతో నిర్మాణం:దిడ్డి బాలాజీ, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వైస్‌చైర్మన్ జిల్లా కేంద్రంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంకు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. భువనగిరి పట్టణంలో 1500-2000 గజాల స్థలాన్ని కేటాయిస్తే రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రూ. 2కోట్లతో భవనాన్ని నిర్మించనున్నాం.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

■ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ




**ఖమ్మం రూరల్, నవభూమి, మే 13:** మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల జనరల్ బాడీ సమావేశం మండల కమిటీ సభ్యులు వరగాని మోహన్ రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సరళ మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేద మహిళలకు నెలకు 2,500 రూపాయలు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకే గ్యాస్ తదితర హామీలు నెరవేర్చడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఈ నెల 19వ తేదీన మార్క్సిస్టు మహోనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. ఖమ్మం రూరల్ మండలంపై మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ వహించి,సంక్షేమ పథకాలు అర్హులైన వారికే అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య, తోట పెద్ద వెంకటరెడ్డి,పి.మోహన్ రావు, వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, భూక్య నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, మండల కమిటీ సభ్యులు ఏటుకూరి ప్రసాద్ రావు, ధనియాకుల రామయ్య, కారుమంచి గురవయ్య, చామకూరి రవీందర్, పెంట్యాల నాగేశ్వరావు, మల్లెబోయిన రాజశేఖర్, వరగాని వెంకటేశ్వర్లు, పొన్నం భాస్కర్, చిలువేరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు